# తులారాశి - 2013 సంవత్సరములో మాస ఫలితాలు

## సెప్టెంబరు 24 - అక్టోబరు 23 మధ్యలో జన్మించిన వారు ఈ రాశికి చెందిన వారు.

**2013 : జనవరి :** – దైవ సంబంధిత విషయములు సంతృప్తి కరముగా ఆచరిస్తారు. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనమును చేయుట చాలా మంచిది. సరస్వతీ తిలక ధారణముతో శుభములకు ఆశ్రయమును కల్పించండి. ముఖ్యమైన విషయములకు సంబంధించి నిర్ణయాత్మక చర్చలు జరుగుట, సుదీర్ఘమైన లేఖలు వచ్చుట సంభవ మగును. మిమ్ములను వ్యతిరేకించే స్త్రీలు–ఆకస్మికముగా మీకు అనుకూలముగా మారుట అమిత ఆశ్చర్యము కలిగిస్తుంది. సన్నిహితులను గురించి విమర్శలను వినవలసి వస్తుంది. మీ పథకములకు ప్రభుత్వ ఆమోదము, గుర్తింపు లభించవచ్చును. కుటుంబ సభ్యుల సంతకములు గల పత్రములు ముఖ్యమైన కాగితములు, విలువైన వస్తువులు కనబడకుండా పోవుట లేదా దొంగిలింప బడుట. జరుగవచ్చును. ఒక నూతన పథకమునకు మీరు వేస్తున్న ప్రణాళిక అనుకూల దిశగా పయనిస్తూ ఉంటుంది. మీ నైపుణ్యములను, శక్తి సామర్థ్యములను ప్రదర్శించుటకు ఒక మంచి అవకాశము లభిస్తుంది. ఈ మాసములో అనుకున్న ధనము మీ చెంతకు చేరుతుంది. పరిశోధనలు, విచారణలు క్రీడలు, వినోద కార్యక్రమములు, ఆధ్యాత్మిక, ధార్మిక విషయములు అనుకూలిస్తాయి. మీ పై అధికారులు ఎక్కువగా మీ సలహాలను కోరుట, మీ ప్రాధాన్యత పెరుగుట జరుగుతుంది. అష్టముఖి రుద్రాక్ష ధరించడం చెప్పదగిన సూచన.

**2013 :: ఫిబ్రవరి :** – వృత్తి పరమైన అభివృద్ధి విషయములలో సేవకా జనము, స్నేహితులు మీ వేగమును అందుకోలేక ఇబ్బందిని కలిగిస్తారు. గృహ నిర్మాణ కార్యక్రమములు అనుకూలిస్తాయి. వృత్తి ఉద్యోగ పరమైన అభివృద్ధి నిమిత్తము.. మీ వ్యక్తులను దూర ప్రాంతములకు పంపిస్తారు. నూతన వ్యక్తులతో సంబంధములు మెరుగు పడుట జరుగుతుంది. మీరు చేస్తున్న అవిరళ కృషికి కుటుంబ సభ్యుల సహాయ సహకారములు మీరు ఆశించిన మేరకు అందక పోవచ్చును. అనుకున్న పనులు సవ్యముగా జరుగుటకై రాజకీయ నాయకుల చుట్టూ పదేపదే తిరగవలసి వస్తుంది. సంతానము మీరు చెప్పినట్లు వినక పోవుట వలన...అశాంతి కలుగుతుంది. నిత్యమూ లక్ష్మీతామర వత్తులతో దీపారాధన చేయుట వలన ఎంతో శ్రేయస్కరమగును. మీకు రావలసిన అనుమతి పత్రములకు, సర్వ విషయ అనుకూలతలకు ఒక స్త్రీ అడ్డుపడవచ్చును. దైవభక్తితో పుణ్య కార్యముల మీద మీ దృష్టిని,సమయమును కేటాయిస్తారు.

**2013 : మార్చి :** – కొంగ్రొత్త వ్యాపార, వ్యవహారములకు, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ కార్యక్రమములను ప్రారంభించుటకు అనుకూల సమయము. ప్రచురణలకు, ఉద్యోగ దరఖాస్తులను చేయుటకు, ఇంటర్వ్యూలకు సంబంధించిన అభ్యర్థనలు సమర్పించుటకు అనుకూలమైన కాలము. క్రయ, విక్రయముల యందు జాగ్రత్తలను వహించాలి. గ్రహణ జాగ్రత్తలను పాటించండి. నాగ సింధూరమును ధరించుట శ్రేయస్కరము స్నేహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయమును చవి చూస్తారు. వైద్య విధానములో క్రొత్త పద్ధతులను అనుసరించుట వలన ఆరోగ్యము మెరుగయ్యే అవకాశములు కనిపిస్తున్నాయి. ప్రభుత్వము నుండి రావలసిన ఎరియర్స్, బోనస్‌లు అందుతాయి. భాగస్వామ్య వ్యాపారములోనూ, వ్యాపార లావా దేవీలలోనూ... స్నేహితుల, బంధువుల సలహాలను పాటించ వలసి వస్తుంది. ఆధ్యాత్మిక కార్యక్రమముల మీద దృష్టిని కేంద్రీకరిస్తారు. ఆర్థిక పరిస్థితులు మెరుగు పడుట వలన మానసిక ఉల్లాసమును కలిగియుంటారు. అధికారుల అండదండలు లభించుట వలన వృత్తి యందు రాణించగలుగుతారు.

www.mulugu.com

**2013 : ఏప్రిల్ :** – ఆరోగ్య పరమైన జాగ్రత్తలను వహించండి. అధిక శ్రమలను పంచుకొనుటకు నమ్మకస్తులైన వారిని ఎన్నుకొని, బాధ్యతలను అప్పగిస్తారు. ఆర్థిక పరమైన సాహసములు ఫలిస్తాయి. మూలకముగా రావలసిన ధనము కాగితముల వరకే పరిమితము కాకుండా. ఆచరణలో ధన ప్రాప్తి కలుగుతుంది. దృష్టి చర్మ సంబంధిత విషయములలో జాగ్రత్తను వహించండి. ప్రధానముగా ప్రజల సంబంధ బాంధవ్యములతోనే ముడిపడి ఉన్న వృత్తి ఉద్యోగముల వారికి ఆర్థిక అనుకూలత గలదు. ప్రఖ్యాతి సాధారణముగా ఉంటుంది. పుణ్యక్షేత్రముల సందర్శన, ఆధ్యాత్మిక కార్యక్రమముల నిర్వహణ ఇవి మనసు ప్రశాంతముగా ఉండుటకు కారణము అవుతుంది. పొలముల మీద వచ్చే ఆదాయమునకు ఆటంకము కలుగుతుంది, బంధు వర్గము వారిని ఆపదలో ఆదుకోవలసిన స్థితి తప్పక పోవచ్చును. లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెస్తారు. జాగ్రత్త వహించండి! కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. అమ్మిన వస్తువులనే తిరిగి కొనుగోలు చేస్తారు. ప్రయాణములలోని అజాగ్రత్త వలన ఈతి బాధలు, శారీరక అలసట అధిక మవుతాయి. అష్టమూలికా గుగ్గులంతో ధూపం వేయడం వలన మేలు కలుగుతుంది.

**2013 : మే :** – మీతో సాన్నిహిత్యమును పెంచుకొని, మీకు అనుమానము రాకుండా రహస్యములను సేకరించే యత్నములు జరుగుతాయి. జాగ్రత్తలను వహించండి. అంతరంగిక చర్చలు జరిగే చోట క్రొత్త వారికి అవకాశమును ఇవ్వవద్దు. " మీతో లేని చనువును కల్పించుకొని, అలానే ప్రచారమును చేసికొని, లబ్దిని పొందే వారు దేనికైనా తెగించ గలరని " గ్రహించండి. ముఖ్య పత్రముల, ఆర్థిక లావాదేవీల వివరముల భద్రతా విషయంలో అజాగ్రత్త వద్దు.వాటిని ఎవరూ ఊహించని చోట భద్రపరచండి. దీని దుష్ ప్రచారాలను పట్టించుకోవద్దు మౌనంగా ఉండటమే మేలు. ఈ విధమైన దుష్ప్రచారములు, చేయడం వలన ఏ ప్రయోజనం

ఉండదని మీ వైరి వర్గమే గ్రహిస్తారు. ఈ విధమైన దుష్ప్రచారాలకు మీ అజాగ్రత్తే కారణం అవుతుంది. ఎవరైనా సరే మేలును ఊరకే చేయరని కాస్త ఆలస్యముగా సమాజము అర్థము చేసుకుంటుంది. కుటుంబాభివృద్ధి బాగుంటుంది. ప్రయాణములలో ఆత్మీయ వర్గమునకు సంకట స్థితులు ఏర్పడి, మానసిక ఆందోళనలకు దారి తీయవచ్చును. నిత్యమూ.. నాగ సింధూరమును ధరించండి. తప్పక మేలు జరుగుతుంది.

**2013 : జూన్: –** ఆధునిక పరికరముల కొనుగోలుకు, రిపేర్స్‌కు ఖర్చులు, అధికముగా అవుతాయి. సహోదర వర్గము వారికి సహాయ పడవలసిన స్థితి వలన ఆర్థిక భారము, కొన్ని మనస్పర్థలు రావచ్చును. గృహములోని అశాంతికి ప్రత్యేక కారణములను వెదుక వలసిన అవసరము లేదు. "ధర్మమును తప్పకుండా మీరు చేసే కృషికి భగవంతుడు తోడ్పడుతాడు. దూరముగా ఉన్న ఆత్మీయులు " అపార్థము చేసుకున్నాము. అని దరికి చేరే రోజు వస్తుంది. పదజాలము సక్రమముగా ఉండాలి, మాటల వరకే మీ కోపమును పరిమితము చేయండి. అందువలన మీకు మేలు జరుగుతుంది. అసలు సమస్యలు ప్రస్తావనకు రాకుండా వేరు సమస్యలను గూర్చి మాటలాడుట జరిగిపోయిన వాటిని గురించి తిరిగి చెప్పుటు వంటి సంఘటనలు అరికాలిమంటను నెత్తి కెక్కించుకున్న విధముగా ఉంటుంది. దేవాలయ దర్శనముల వలన మనశ్శాంతి చేకూరును.అక్కడ కూడా ప్రశాంత వాతావరణము లేకుండా చేసే వారిని దూరముగా ఉంచండి. కార్యాలయములో కొంత మంది పెత్తనమునకు ఉద్వాసన చెప్పుట, కొంతమందిని "రావద్దని చెప్పుట వృత్తి వ్యవహారములలో బంధుత్వములకు తావు లేకుండా ప్రవర్తించుట వంటి పనులను చేస్తారు ఈపరిణామములు మీ విలువను పెంచుతాయి. టెండర్స్, జాబ్ వర్క్, ఎగుమతి ఆర్డర్స్ అనుకూలిస్తాయి. సమాచార సంబంధిత విషయములను ఇతరులకు అప్పచెప్పవద్దు. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట వలన శ్రీమహాలక్ష్మి అమ్మవారికి ఆరావళి కుంకుమతో కుంకుమార్చనములను చేయుట వలన తప్పక మేలు జరుగుతుంది ఉద్యోగములో స్థాన చలన యత్నములు అనుకూలముగా మారుతాయి.

**2013 : జూలై: –** మీ కార్యక్రమములకును, సంతానము యొక్క అభివృద్ధికి ఆటంకములను కల్పించే యత్నములు జరుగుతాయి. ముఖ్యముగా మీ ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నములు అధికము కావచ్చును. సమాజములో ఉన్నత స్థానములోని వారు తక్కువ స్థాయి వ్యక్తులతో శ్రుతిని కలిపి, అధర్మముగా ప్రవర్తించుట, మీకు బాధకన్నా ఆశ్చర్యమును కలిగిస్తుంది. న్యాయముగా మీకు రావలసిన పేరు ప్రఖ్యాతలకు, ధనమునకు కొన్ని ఆటంకములను గలిగించుటకై కొంత మంది మోకాళ్ళను అడ్డుపెట్టుట వంటి సంఘటనలు జరుగువచ్చును. ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందక పోయినా ఉనికికి మాత్రము ముప్పులేదు. మీరు ప్రేక్షక పాత్రను వహించుట, మీ నుండి ప్రతిస్పందన లేక పోవుట, మీరు రెచ్చిపోయి ప్రవర్తించక పోవుట వంటి వాటి వలన ప్రత్యర్థి వర్గము నీరసించి పోయే అవకాశము ఉన్నది. ఎందరు అడ్డుబెట్టినా దైవానుగ్రహము కృషిని గుర్తించేలా చేస్తుంది. దానితో అన్నీ సద్దుమణుగుతాయి.కుటుంబము నందు జరిగే శుభకార్యములను గురించిన దుష్ప్రచారమును మాత్రము ఆదిలోనే ఖండించండి. కుటుంబ ఐకమత్యము వలన, సన్నిహితుల సహకారముల వలన విజయ సాధన దిశగా పయనిస్తారు. నూతన కార్యక్రమమునకు శ్రీకారము జరిగిన రోజున అఖండ విజయ ప్రాప్తి కలిగేలా సంఘటనలు నిరూపిస్తాయి. అధికార వర్గము వారు అండగా ఉంటారు. నిత్యమూ నాగ సింధూరమును ధరించండి. దైవ సహాయము లభిస్తుంది.

**2013 : ఆగస్టు : –** మీరు అందలమును ఎక్కించిన రాజకీయ నాయకులు ఉద్యోగమునకు సిఫారస్ చేసి నియమించిన వారి వలననే... కొన్ని ప్రతికూల ఫలితములు ఏర్పడతాయి. సామూహిక అంశముల ప్రస్తావన తెచ్చి వ్యక్తిగత ప్రయోజనములకు ఇబ్బందిని తెచ్చుకుంటారు. ధర్మము మీ వైపున ఉన్నదని సంతృప్తి మాత్రము మిగులుతుంది. ఆర్థిక వ్యవహారములు సాధారణము! వాహన, ప్రయాణ విషయములలో, గృహములోని స్త్రీల ఆరోగ్య విషయములలో జాగ్రత్తను వహించండి. పన్నులను చెల్లించే విషయములలో జాగ్రత్తలు అవసరము! రుజువులను, సాక్ష్యములను దగ్గరనే ఉంచుకోండి. చెల్లించిన బిల్స్‌నే తిరిగి చెల్లించుట, వాటి కొరకు అప్పీల్స్ వంటివి చేయవలసి రావుట. మీ స్వంత మనుషుల అజాగ్రత్తయే! స్థాయికి తగని మాటలను వినవలసి వస్తుంది. " నడమంత్రపు వైభోగములో తులతూగు వారు అంతకుమించి మాటలాడరు" అని గ్రహించి, మనసులోనే సరిపెట్టుకోండి. కొన్ని అవమానములను చేదు అనుభవములను, సంఘటనలను అనుకూలముగా మార్చుకుంటారు. మీ వైఖరి మంచి మార్పుకు కారణము అవుతుంది. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట వలన మేలు జరుగుతుంది. ప్రతి శుక్రవారమూ శ్రీ మహాలక్ష్మీ దేవికి ఆరావళి కుంకుమార్చనను చేయండి.

**2013 : సెప్టెంబరు : –** ఎన్నో రకముల అవకాశములు మీ ముందు ఉంటాయి. ఆ అవకాశములను మీరు పరిశీలించుకొని జాగ్రత్తగా ఎంచుకున్న రంగములను బట్టి మీ అభివృద్ధి ఆధారపడి ఉంటుంది. బంధువులు, నిపుణుల సలహాలను మాత్రమే తీసుకోండి మేలు జరుగుతుంది. ప్రజా సంబంధముల వృద్ధిని ఒక ఉద్దేశ్యముతో ప్రారంభిస్తే అది వేరొక మలుపు తిరుగుతుంది. ఉపయోగ పడే వ్యక్తులు మేధావులు, అధికారుల కన్నా చందాలకు పీక్కు తినే వారే.... మీ పేరును చెప్పి అప్పులను చేయుట అది మీకు చెప్పక పోవుట, మీ సిబ్బంద మీద, మీ కన్నా అధికారమును చెలాయించుటను అధికము చేసే వారు ఎక్కువవుతారు. "

www.mulugu.com

స్థాయికి తగని వ్యక్తులను నెత్తి కెక్కించుకున్నారన్న అపప్రద తప్పక పోవచ్చును. ఇంటా,బయటా ఇదే విమర్శ, మీకు సహాయ నిరాకరణకు కారణము అవుతుంది. స్థిరాస్తులు వ్యక్తిగత సామర్థ్యము ద్వారా సంపాదన సంతృప్తికరముగానే ఉంటుంది. " నష్టపోయామని" భావించిన ధనము కూడా చేతికి వస్తుంది. నూతన బాధ్యతలు గౌరవమును తెస్తాయి. వ్యక్తిగత అలవాటుల వలన, సన్నిహిత వర్గముగా చెలామణి అవుతున్న వారి వలన, వృత్తి ఉద్యోగ వ్యాపారములలో చికాకులు తప్పవు. గ్రహణ ప్రభావము ఉంటుందిగాబట్టి పరిహార శాంతి అవసరమౌతుంది. గ్రహణాలు మూఢమి వల్ల చికాకులు, పనులలో ఆటంకాలు అధిక ధన వ్యయం సంభవిస్తాయి. సర్వ రక్షా చూర్ణంతో స్నానమాచరించండి, నవగ్రహ దోషాలను నివృత్తి చేసుకోండి.

**2013 : అక్టోబరు :** – డాక్యుమెంట్స్, ముద్రణా పరమైన, రాని బాకీలు, భూమి స్థిరాస్తుల సంబంధితమైన రాబడి ఉద్యోగ పరముగా రావలసిన సౌకర్యములు, ధన, ప్రాప్తి ఇవి ఇబ్బందికి గురి చేయవచ్చును. అన్ని పనులూ పూర్తియై సాంకేతిక పరమైన ఇబ్బందులను అధిగమించి, మీరు ప్రయోజనములు పొందుతారు. ప్రత్యర్థి వర్గము వారి ఆవేదన కన్న సంకుచిత మనస్తత్వము గల వ్యక్తుల వలన ప్రయోజనములు, సమయమునకు చేతికి అందక పోవచ్చును. లేదా మీరే నిరాకరించ వచ్చును. అప్పులను, చేసి అనేక కార్యములను దిగ్విజయమును చేస్తారు. మంచి తనముతో,యుక్తితో అభివృద్ధికి అవసరమైన సాహసములను పటిష్ఠము చేసుకుంటారు. కృతజ్ఞత లేని వ్యక్తులను పట్టించుకోరు తెలిసిన వారి ద్వారా గానీ, సుపరిచితుల ద్వారా గానీ, సులభముగా కావలసిన పనులను ఇతరుల ద్వారా ధన వ్యయమును చేసి సాధిస్తారు. చాలా మంది ప్రశ్నలకు మీ నుండి మౌనమే సమాధానము అవుతుంది. అవధులను దాటిన ఆవేశము, సహించలేని దుర్మార్గములు, మానసికముగా కఠిన నిర్ణయములను తీసుకునే స్థితిని కల్పిస్తాయి. మౌనం వహించి ఉంటారు. అందరూ అనుకునే విధముగా కోపము, ప్రతీకారము లేని వ్యక్తిగా పైకి కనిపించినా మీ ఆంతర్యము ఏమిటో మీకు మాత్రమే తెలుస్తుంది. ధర్మము, మీ పక్షముననే ఉన్నది. మీ నిర్ణయములు సత్ఫలితములనిస్తాయి. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయండి. అనేక శుభములు మీ దరికి జేరగలవు.

**2013 : నవంబరు :** – నూతన వ్యాపార విషయములకు అనుకూల సమయము మనస్పర్థలు గల వ్యక్తులు దరికి చేరతారు. ఓర్పుతో, నేర్పుతో అందరితో కలిసి పనిచేసే ధోరణిని అవలంబిస్తారు. మీ స్థాయి స్థానములను మరచి పోయి, అరమరికలు లేకుండా అందరినీ ఆదరిస్తారు. " ఇవన్నీ.. తిరిగి చేదు అనుభవములకు దారి తీస్తాయని మీ సన్నిహిత వర్గముల వారు గగ్గోలు పెట్టినా మీరు న్యాయము అనుకున్నది చేస్తారు. సమాజములో జరిగే కొన్ని సంఘటనల ప్రభావము వలన మంచి వారు కూడ వారి వారి సిద్ధాంతములను మార్చుకో వలసిన పరిస్థితి వస్తుంది. ఇదే బాటలో మీ జాతకము కూడా పయనించవచ్చును. ప్రజలలో మీ పరపతిని ఉపయోగించు కొనుటకు అన్ని రకములుగాను ప్రయత్నములు జరుగుతాయి. ముఖ్యమైన బరువు బాధ్యతలను దింపుకొను యత్నములో విజయమును సాధిస్తారు. కుటుంబమునకు మేలు చేసే అంశము ఇది. మీ సహాయము లేకుండానే మీ సంతానము కీర్తి, ప్రతిష్టలను తెస్తారు. ఓ వైపు సంతోషము, కొంత ఆత్మ న్యూనతా భావములు కలుగవచ్చును. అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట, సరస్వతీ తిలక ధారణములను చేయుట తప్పక మేలు చేస్తుంది. రుద్రాభిషేకమును ప్రతి మాస శివరాత్రి రోజున చేయండి, తప్పక భగవంతుడు మేలు చేస్తాడు.

www.mulugu.com

**2013 : డిశంబరు :** – నూతన బాధ్యతలు ప్రజా సంబంధములను అభివృద్ధి పరచు కొనుట, మీ స్థాయికి తగని వ్యక్తులతో పోరాటములు, రాని బాకీలు, స్తిరాస్తుల వ్యవహారములు, అమ్మకములు కొంత ప్రతికూల వాతావరణములోనే ఉంటాయి. వ్యవహారములను పూర్తిగా సానుకూల పరచుకొనుటకు తగిన బలము, బలగము ధైర్యము లోపించ వచ్చును. ప్రత్యర్థి వర్గము వారికి దెబ్బతీసే అవకాశములను మీరే కల్పిస్తారు. ఐతే ప్రత్యర్థి వర్గము మీ కంటే బలహీనముగా ఉండుట, ఆ వర్గములోని వారిలో కొంతమంది మీ సానుభూతి పరులగుట వలన ప్రత్యర్థి వర్గము మిమ్ములను ఏమీ చేయలేదు. మీరే కొద్దిగా ఆధిక్యములోన ఉంటారు. " విధాన పరమైన ముఖ్య విషయముల యందు మీ అభిప్రాయములలో రాజీ ధోరణి ఏర్పడుతుంది. పట్టు విడుపు లౌక్యములు లేనిదే, కార్యసాధన కష్టమని" గ్రహిస్తారు. మీ మీద ఆధారపడిన వారి కొరకు మీ అభిప్రాయములను మార్చుకుంటారు. " నూతన సంతోషము కలుగుతుంది. వ్యక్తిగత ఆరోగ్యమును, మెరుగు పరచుకోవలసిన స్థితిని గుర్తిస్తారు. ముఖ్య చర్చలు పురగోమిస్తాయి. నిత్యమూ అష్టమూలికా తైలముతో దీపారాధనము చేయుట, నాగ సింధూర ధారణమును చేయుట వలన, దైవాను గ్రహము లభించును.